క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మందుల సామేల్



సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని కృష్ణ జ్యువెలర్స్ నుంచి పాత బస్టాండ్ వరకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేయడంతో పాటు డీపీఆర్ మార్పు చేసే పనుల్లో భాగంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్బీనగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. పాత బస్టాండ్, శృతినగర్, ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాల, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, తాగూర్‌రోడ్, సంజీవనగర్, హన్మాన్‌వాడ ఏరియాలో బంపర్లు, బ్యాక్ పిడింగ్ మార్పు చేసే సమయంలో ఉదయం, సాయంత్రం సమయాల్లో గంట పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సర్వీస్‌లను కొత్త ఎల్‌టీ లైన్‌కు మార్పు చేసేందుకు కొత్త సర్వీస్ వైరు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పడే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రమాణ స్వీకారోత్సవం



ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న సభ్యులు

భువనగిరి : రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా పలుగుల ఆగేశ్వర్‌రావు, సెక్రటరీగా తివిటి వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా ఇటికాల దేవేంద్రచారితో పాటు సభ్యులతో క్లబ్ గవర్నర్ సోమవరపు రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కరిపే నర్సింగ్‌రావు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్ట్‌లు అందజేత

మండలంలోని అనంతారం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం రోటరీ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్‌లు అందజేశారు. పాఠశాలకు సౌండ్ బాక్స్ బహూకరించారు. అనంతరం ఏడుగురు విద్యార్థులకు కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సుమంత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎంపల్ల బుచ్చిరెడ్డి, సద్ది వెంకట్‌రెడ్డి, ఫక్కీర్ కొండల్‌రెడ్డి, కరిపే నర్సింగ్‌రావు, ఎండీ హనీఫ్ మెమన్, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు



రచ్చ యాదగిరి



బూరుగు వెంకటేశం

రామన్నపేట : చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీలో రామన్నపేటకు చెందిన ఇద్దరు చేనేత నాయకులకు అవకాశం లభించింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రచ్చ యాదగిరి, సలహా మండలి సభ్యుడిగా బూరుగు వెంకటేశంను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చేనేత వృత్తి పరిరక్షణతోపాటు, పద్మశాలీల శ్రేయస్సుకు కృషి చేస్తామని తెలిపారు.

నోట్ బుక్స్ అందజేత

యాదగిరిగుట్ట : పట్టణానికి చెందిన కైరంకొండ ఉషారాణి అనిల్ కుమార్ దంపతులు శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న వేద పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.జానకమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట : ఈ నెల 20న నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించనున్న యువ కవి సమ్మేళనం సాహితీ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్‌రావు, సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు చినబాబు, వెంకట్‌గౌడ్, కిషన్, రవీందర్‌రావు, శ్రీనివాస్, గోపికృష్ణ , యాదగిరి, సైదులు, కుమారస్వామి, తిరుమలేష్ పాల్గొన్నారు.

బస్సులు రావు.. అవస్థలు తీరవు

- రాజాపేట – ఆలేరు మధ్య బస్సు సర్వీసులు లేక ఇబ్బందులు
- ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
- రద్దయిన బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని వేడుకోలు



రాజాపేటలో యాదగిరిగుట్ట బస్సు ఎక్కేందుకు క్యూ కట్టిన ప్రయాణికులు

రాజాపేట : మండలకేంద్రం నుంచి నియోజకవర్గ కేంద్రమైన ఆలేరుకు బస్సు సర్వీసులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం రాజాపేట నుంచి ఆలేరు మండల కేంద్రానికి నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. కొంతమంది ఆలేరులో గల రైల్వే స్టేషన్ నుంచి రైలులో హైదరాబాద్‌కు వెళ్లి వస్తుంటారు. అయితే మండల కేంద్రం నుంచి ఆలేరుకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఒక్కోసారి ప్రైవేటు వాహనాలు సైతం అందుబాటులో లేకపోతే యాదగిరిగుట్ట మీదుగా ప్రయాణం సాగిస్తున్నారు. దీంతో 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలేరుకు యాదగిరిగుట్ట మీదుగా వెళ్లడం తో 40 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

రద్దయిన బస్సులు..

రాజాపేట మండల కేంద్రం నుంచి జనగామ డిపోకు చెందిన రేణికుంట సెటిల్ బస్ ఉండేది. ఈ బస్సు రేణికుంటలో నైట్ హాల్ట్ చేసి ఉదయం బయలు దేరేది. రాజాపేట నెమిల, దూదివెంకటాపురం , కొలనుపాక, ఆలేరుకు చేరేది. అదేవిధంగా యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆలేరు–అమ్మనబోలు బస్సు నిత్యం నాలుగు ట్రిప్పులు రాజాపేటకు వస్తూ పోతూ ఉండేది. ఈ బస్సుల ఆలేరు మీదుగా ఉండడంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేది. కాగా గత 13ఏళ్ల క్రితం రోడ్డు మార్గం సరిగా లేదనే కారణం చూపుతూ జనగామ డిపోకు చెందిన రేణిగుంట నైట్ హాల్ట్ బస్సు రద్దయింది. అంతేకాకుండా యాదగిరిగుట్ట డిపోకు చెందిన అమ్మనబోలు బస్సు నాలుగు ట్రిప్పులకు బదులుగా ఉదయం ఒకసారి సాయంత్రం ఒకసారి మాత్రమే కొనసాగుతుంది. ఈ బస్సు కూడా ఉదయం 6 గంటలకు యాదగిరిగుట్ట నుంచి బయలుదేరి రాజాపేట, కురారం, పారుపల్లి, బొందుగుల, సోమారం, లక్ష్మక్కపల్లి, కొలనుపాక గ్రామాలు తిరుగుకుంటూ పోతుండడం.. ఆదివారం, పండుగ రోజుల్లో రద్దవుతుండడంతో ప్రయాణికులు ఈ బస్సు ఎక్కేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి గతంలో మాదిరిగా బస్సులు కొనసాగించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

రద్దయిన బస్సులు కొనసాగించాలి



గతంలో రాజాపేట నుంచి నెమిల గ్రామం మీదుగా బస్సులు నడిచేవి. ఈ రూట్‌లో బస్సులను రద్దు చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రద్దయిన బస్సులు కొనసాగించాలని కోరుతున్నాం.

– బత్తిని సుధాకర్ గౌడ్, నెమిల

ఇబ్బందులు పడుతున్నాం



రాజాపేట మండల కేంద్రం నుంచి ఆలేరుకు వెళ్లడానికి బస్సులు లేక యాగిరిగుట్ట మీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. సరైన రోడ్డు సౌకర్యం లేని కారణంగా రద్దయిన జనగామ డిపోకు చెందిన రేణికుంట నైట్ హాల్ట్ బస్సును తిరిగి కొనసాగించాలి. ఒక్కోసారి ఆటోకు వెళ్దామనుకున్న ఆటోలు కూడా ఉండవు. ప్రజా ప్రతినిధులు స్పందించి ఆలేరుకు బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– అవదూత బాబు, రేణికుంట

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాఘవాపురంలో హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధితో ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, పంజాల రామాంజనేయులుగౌడ్, సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, ఆగమయ్య, బస్వయ్య, నరేందర్‌రెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఆర్‌బీఐ ఏజీఎం లక్ష్మీశ్రావ్య

మోటకొండూర్: ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం లక్ష్మీశ్రావ్య పేర్కొన్నారు. శుక్రవారం మోటకొండూరులోని కెనరా బ్యాంక్ ఎదుట సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు. బ్యాంక్ ఖాతా లేని వయోజనులకు ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన ఖాతాలు ప్రారంభించటంతో పాటు సురక్ష భీమా యోజన, జీవన్ జ్యోతి బీమా, అటల్ పెన్షన్ యోజన పథకాల్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ, ఎస్‌ఎస్‌టీ ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, కెనరా బ్యాంక్ మేనేజర్ చిన్న, వంశీ, మల్లేష్, ప్రవీణ్, అరుణ, లావణ్య, సునీత, రాజశేఖర్ పలువురు బ్యాంకు సిబ్బంది తదిరతరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పీఆర్‌టీయూ పోరాటం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



ఆలేరు : ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఆలేరు : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ పోరాటం చేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. పీఆర్‌టీయూ పరపతి సహకార సంఘం ఏర్పాటు చేసి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఈడీ అర్హత కలిగిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఎల్‌ఎఫ్‌ఎం హెచ్‌ఎంలుగా పదోన్నతి కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఉపాధ్యాయులకు కొత్త ఏకీకృత సర్వీస్ రూల్స్ రాబోతున్నాయన్నారు. ఉపాధ్యాయులకు కొత్త ఆరోగ్య కార్డులు అందించేందుకు ప్రభుత్వంతో చర్చలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన వివిధ మండలాలకు చెందిన విద్యార్థులను నగదు పురస్కారాలు అందజేశారు. సమావేశంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, కార్యదర్శి గడసంతల మధుసూదన్, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మాదాని జోసఫ్, దశరథరెడ్డి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నర్సింహ్మారెడ్డి, జిల్లా నాయకులు కాంతారావు, బుషిపాక రాములు, బూడిద శ్రీను, పోరెడ్డి రంగయ్య, కోట శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి, గడసంతల భాస్కర్, తునికి చంద్రశేఖర్, తిప్పతిరెడ్డి, ధర్మారపు వెంకటయ్య పాల్గొన్నారు.

పీఆర్టీయూ బలోపేతానికి కృషి చేయాలి

బీబీనగర్: ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న పీఆర్టీయూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం చైర్మన్ కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అమరేంధర్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వర్‌రావు, మాధవి, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి పాల్గొన్నారు.

మోటకొండూర్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఉమాశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ రఘురాంరెడ్డి, శ్రీపతి నరేందర్, కొడపర్తి సోమయ్య, ప్రభాకర్‌రెడ్డి, లోకేష్‌కుమార్, నర్సిరెడ్డి, విశ్వరూపం , సుధారాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



మోటకొండూర్ : ఇందిరమ్మ ఇంటి పనులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



గుండాల : ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలిస్తున్న డీపీఓ సునంద

మోటకొండూర్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగదివ్య, డీటీ జయమ్మ, ఆర్‌ఐ ఆసీఫ్, ఎంపీఓ కిషన్, ఏపీఎం సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

గుండాల : ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డీపీఓ సునంద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా గుండాల, గంగాపురం గ్రామాలను పరిశీలించారు. గ్రామంలో మురుగు నీటి నిల్వలు ఉండకూడదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉంటే సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అనంతరం మాసాన్‌పల్లిలో పర్యటించారు. ఆమె వెంట ఎంపీడీఓ పి.దేవేందర్ రావు, ఎంపీఓ సలీమ్, పంచాయతీ కార్యదర్శులు మునావర్, బాలలక్ష్మి పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని కొత్త గుండ్లపల్లిలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పకడ్బందిగా చేపట్టాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ గణేష్, డిప్యూటీ తహసీల్దార్ సత్యం, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

వలిగొండ : మండలంలోని ఆరూర్, నరసాయగూడెం, వెంకటాపురం, గురునాథ్‌పల్లిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీడీఓ జలంధర్ రెడ్డి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలన్నారు. ఆరూర్లో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. ఆయన వెంట ఆయా గ్రామాల కార్యదర్శులు రమేష్, మౌనిక, ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించొద్దు



బొమ్మలరామారం : వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ చంద్రబాబు, ఎస్ఐ శ్రీశైలం

భూదాన్‌పోచంపల్లి : వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించొద్దని చౌటుప్పల్ రూరల్ సీఐ రాములు అన్నారు. మండల డల శివారులోని దేశ్‌ముఖి, కవాడిపల్లి గ్రామాల సరిహద్దుల్లో శుక్రవారం నాకాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ చేశారు. వాహనదారులు ఆర్‌సీలు, డ్రైవింగ్ లైసెన్స్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని రంగాపూర్ చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో ఎస్ఐ బుగ్గ శ్రీశైలం, భువనగిరి ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ పాల్గొన్నారు.

రాజాపేట: మండలంలోని బొందుగుల గ్రామంలో శుక్రవారం యాదగిరిగుట్ట సీఐ శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని మూడు ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ అనిల్‌కుమార్ , హెడ్‌కానిస్టేబుల్ కొండ యాదయ్య, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని చిట్యాల–భువనగిరిరోడ్డుపై శుక్రవారం సీఐ ఎన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. డాక్యుమెంట్లు, నంబర్‌ప్లేట్లు సరిగా లేని పది ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీబీనగర్: బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు మెట్టు వద్ద శుక్రవారం రాత్రి పోలీస్‌లు వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేయడంతో పాటు అనుమానిత వ్యక్తులను విచారించారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న లావుడియ రాజు

భువనగిరిటౌన్ : విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతికుమార్ అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్‌ఎఫ్ఐ ఏఐఎస్‌ఎఫ్ సంఘాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశం వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని 23న నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించలేదని ఆరోపించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్, గురుకుల విద్యాసంస్థల్లో జరిగిన ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలన్నారు. బంద్ కు విద్యాసంస్థల యజమానులు అధ్యాపకులు మేధావులు, విద్యార్థులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ధరావత్ జగన్ నాయక్, నాగేష్, చింటూ, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి బన్నీ వంశీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

భూదాన్‌పోచంపల్లి : విద్యతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమని..విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను ఎదగాలని భువనగిరి చైల్డ్ వేల్ఫేర్ అధికారులు నిఖిత, భార్గవి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ 1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు కష్టపడి చదివి తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ తులసి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు సాయివర్ధన్, జ్యోతి, స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్‌కుమార్ అధ్యాపకులు చందన, రాజేశ్వరమ్మ, శ్రీదేవి, స్వాతి, శివశంకర్, వెంకటేశ్, వెంకట్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం శర్మ ఆశయసాధనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

మోత్కూరు : సీపీఎం సీనియర్ నాయకుడు మోత్కూరు ప్రకాశం శర్మ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో సీనియర్ నాయకులు ప్రకాశం శర్మ వర్ధంతి సభను ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం శర్మ మృతి పార్టీకి తీరని లోటని, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన నాయకుడని కొనియాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మాంద్ర చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ నరహరిశర్మ, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు మద్దెపురం రాజు, రాచకొండ రాములమ్మ, బుర్ర అనిల్‌కుమార్, దడిపల్లి ప్రభాకర్, పైళ్ల యాదిరెడ్డి, చింతల కృష్ణారెడ్డి, పైళ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : పద్మశాలి సంఘం మోత్కూరు పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోచం భిక్షపతి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వేముల నారాయణ, ఉపాధ్యక్షులుగా వంగరి యాదగిరి, చిలుక రాములు, ప్రధాన కార్యదర్శిగా జిల్లా రవీందర్, కోశాధికారిగా గుర్రం అంబదాస్, సహాయ కార్యదర్శి పోచం విమల, పోచం శ్రీను, ప్రచార కార్యదర్శులుగా మహేశ్వరం శ్రీను, పగడాల లక్ష్మీనర్సు, కార్యవర్గ సభ్యులుగా మహేశ్వరం నాగరాజు, కస్తూరి లక్ష్మయ్య, శంభులింగం, హనుమంతు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, నాయకులు గంగుల రాములు, నల్ల యాదగిరి, తాటి లక్ష్మణ్, కృష్ణయ్య, గుండు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ టీఎస్‌జీఓ కార్యవర్గం..

మోత్కూరు పాత తాలూకా వైద్య ఆరోగ్య శాఖ టీఎస్‌జీఓ కార్యవర్గాన్ని సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మోత్కూరు యూనిట్ అధ్యక్షుడిగా బచ్చు జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి వెంకన్న, కోశాధికారిగా రవి, కార్యవర్గ సభ్యులుగా రాములమ్మ, శైలజ, జ్యోతిమేరి, స్లీవా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి.ఖదీర్, జిల్లా ఫోరం అధ్యక్షులు కె.వెంకటరమణారెడ్డి, కార్యదర్శి భువనగిరి సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి పారిశ్రామిక సొసైటీ కార్యవర్గ సభ్యుడిగా లక్ష్మీనర్సింహా రెడ్డి

మోత్కూరు : హైదరాబాద్‌లోని చర్లపల్లి మున్సిపాలిటీ పారిశ్రామిక ఏరియా సర్వీస్ సొసైటీ కార్యవర్గ సభ్యుడిగా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో సభ్యుడిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

బోరు మోటారు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని నాగవారిగూడెంలో నీటి సమస్యను పరిష్కరించేందుకు బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ తన సొంత డబ్బులతో వేయించిన బోరుకు శుక్రవారం మోటారు బిగించి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, బీజేపీ నాయకులు ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

భువనగిరి: ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బస్తీదవాఖాను సందర్శించారు. బస్తీ దవాఖానాలో వైద్యులను నియమించాలని కోరారు. ఆయన వెంట నాయకులు వెంకటేష్, అంజయ్య, రియాజ్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల కోఆర్డినేటర్ టీకే రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం స్కూల్ ఆవరణలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. పూర్తి వివరాలకు 83419 60246 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

బాధ్యతల స్వీకరణ

తుర్కపల్లి: తుర్కపల్లి ఎంపీడీఓగా లెంకల గీతారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మాల్కాజిగిరి జిల్లా ముడిచింతలపల్లి ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఆమె బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఆమెను పలువురు మండల పరిషత్ కార్యాలయ అధికారులు సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ప్రవీన్ కుమార్, జహంగీర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పైప్ లైన్‌కు మరమ్మతులు చేయాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మద్దెలమ్మ దేవాలయం ఎదుట కృష్ణా నీటి పైప్‌లైన్ మరమ్మతులు కోసం గుంతలు తవ్వి వదిలేశారని వెంటనే మరమ్మతులు చేపట్టి గుంతలు పూడ్చాలని కోరుతూ ఆలయ ప్రతినిధులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్‌రామ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు గోశిక స్వామి,గుర్రం నర్సింహ, గోశిక అంజయ్య, గోశిక రవి, శ్రీనివాసులు, యాదగిరి పాల్గొన్నారు.

చీకటిమామిడి నుంచి ఖైరతాబాద్‌కు..

- మహా గణపతి తయారీకి 50వరి గడ్డి కట్టల సేకరణ

బొమ్మలరామారం: ఖైరతాబాద్ మహా గణపతి తయారీకి గాను ఈ ఏడాది బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామం నుంచి ఉత్సవ కమిటీ సభ్యులు 50 వరి గడ్డి కట్టలు సేకరించారు. పర్యావరణ హితంగా తయారవుతున్న ఖైరతాబాద్ గణపతికి గత మూడు సంవత్సరాలుగా చీకటిమామిడి గ్రామానికి చెందిన రైతు తిర్మణి భిక్షపతిగౌడ్ 50 వరి గడ్డి కట్టలను ఖైరతాబాద్ నివాసి అయిన రాజుగుప్తాకు అందజేస్తున్నారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యుడైన రాజుగుప్తాకు చీకటిమామిడి గ్రామంలో భూమి ఉండగా.. ఆ పక్కనే భిక్షపతిగౌడ్ వ్యవసాయం పొలం ఉంది.

బ్రిడ్జి నిర్మాణానికి ఉపయోగించే స్టీల్ రాడ్ల చోరీ

బీబీనగర్: మండలంలోని రుద్రవెల్లిలో మూసీ నదిపై నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి పనులు ని లిచిపోగా.. అక్కడ ఉన్న స్టీల్ రాడ్లను గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. గత కొన్ని నెలలుగా బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో లక్షల రూపాయలు విలువ చేసే స్టీల్‌ను దుండగులు విడుతల వారీగా ఎత్తుకెళ్తున్నా రు. గురువారంరాత్రి ఏకంగా స్టీల్ రాడ్లను అపహరించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మాజీ ఎంపీటీసీ కొండల్‌రెడ్డి, శేఖర్, భార్గవ్, అంబేద్కర్, సత్తయ్య, రాజు, అరుణ్‌కుమార్, శ్రీనివాస్, జనార్దన్, వెంకటేష్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

రామన్నపేట : గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రాములు అన్నారు. శుక్రవారం ఇంద్రపాలనగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతం పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పైప్‌లైన్ లీకేజీలు ఏర్పడితే వెంటనే సవరించాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించారు. ఆయనవెంట ఎంపీఓ రవూఫ్‌అలీ, పంచాయతీ కార్యదర్శి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో చేపట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఆస్పత్రి భవనాన్ని డీవైఎఫ్ఐ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు ప్రారంభించి రెండేళ్లు పూర్తయినా ఇప్పటికీ పూర్తికాలేదన్నారు కార్యక్రమంలో నత్తి నరేష్, పల్లె శివకుమార్, బొమ్మగాని వెంకన్న, బండారు విక్రమ్ పాల్గొన్నారు.